# 11

# నిజ ఆరాధకులు

తన్ను ఆరాధింప వెదకేవారినందరిని దేవుడు అంగీకరిస్తాడా? మన భక్తి భావనలు దేవునికి అంగీకారములని మనం ఎలా నిశ్చయం కలిగియుండగలం?

దేవుని ప్రేమలో నిలిచియుండడం షరత్తులతో కూడినదైనట్టు యేసు బోధించారు, "... మీరును నా ఆజ్ఞలు గైకొనినయెడల నా ప్రేమయందు నిలిచియుందురు" (యోహాను 15:10బి). "పాపము చేయువారందరు నీకసహ్యులు" అని దావీదు దేవుని గూర్చి వ్రాశాడు (కీర్తనలు 5:5బి). దేవుని ప్రేమయందు నిలిచియుండాలంటే, యేసువారి ప్రకారం, ఆయనను ప్రేమించి ఆయన ఆజ్ఞలను గైకొనుటపై ఆధారపడియుంది. యేసువారి ఆజ్ఞలను గైకొననివాడు ఆయన ప్రేమలో నిలిచియుండడు, పాపము చేయువారిని దేవుడు అసహ్యించుకుంటాడు. అంటే, దేవుడు నిశ్చయముగా వారి ఆరాధనను అంగీకరించడని అర్థం.

దుష్టులు అపవాది పిల్లలుగా భావింపబడతారు (యోహాను 8:44). కయీను "దుష్టుని సంబంధి" అని యోహాను చెప్పాడు (1 యోహాను 3:12ఎ). అపవాది పిల్లల ఆరాధనను దేవుడు అంగీకరించడనేది స్పష్టం.

దేవుడు అందరినీ, అందరి ఆరాధనను అంగీకరించడనేది కయీనునీ అతని అర్పణను తిరస్కరించుటలో రుజువైయింది (ఆదికాండము 4:4, 5). లోకంలోని ప్రతి నాగరికతలోని ప్రజలు దాదాపుగా ఏదో ఒక దానిని లేక ఎవరో ఒకరిని ఆరాధిస్తున్నారు. ఇశ్రాయేలు చుట్టుపట్లనున్న జనులు యితర దేవతలను ఆరాధించారు. దేవుడు వారిని గాని, వారి ఆరాధనను గాని అంగీకరించలేదు. ఇశ్రాయేలు దుష్టులుగా జీవించ నారంభించినప్పుడు, ఆయన వారి ఆరాధనను అంగీకరించలేదు. వారి అవినీతిని బట్టి, దేవుడు వారిని "అసహ్యించుకున్నాడు," వారి ఆరాధనను నిరాకరించాడు (ఆమోసు 5:21-24).

దేవుడు కోరేది కేవలం ఆరాధన మాత్రమే కాదు. ఆరాధన అంగీకారంగా ఉండడానికి రెండు విషయాలు అవసరమై ఉంటాయి: (1) ఆయన కోరిన ఆరాధనను మనం సమర్పించవలసి యుంటుంది, మరియు (2) మనం ఆయన అంగీకరించే ప్రజలమై ఉండాలి. దేవునికి మన ఆరాధన ఆత్మతోను సత్యముతోను అయ్యుండాలని మనం చూచాం (యోహాను 4:23, 24). తరువాత, దేవుడు అంగీకరించే ఆరాధకుడు ఎట్టివాడైయుండాలో మనం చూద్దాం.

## దేవుని కుమారులైనవారు

బైబిల్లో ప్రస్తావించబడిన రెండే రకాలైన జనులు, దేవుని పిల్లలు మరియు అపవాది

లేక దుష్టుని పిల్లలు (మత్తయి 13:38; 1 యోహాను 3:8, 10). క్రీస్తు రక్తముచే కడుగబడి పరిశుద్ధులైన ఆయన పిల్లలతో మనం చేరినవారమై ఆత్మతోను, సత్యముతోను ఆయనను ఆరాధించువారమై ఉన్నయెడల దేవుడు మన ఆరాధనను అంగీకరించునని నిశ్చయత కలిగియుందుము.

ఆయన మరణ పునరుత్థానముల ద్వారా మనం కడుగబడగలుగునట్టును, దేవుని పిల్లలమగునట్టును యేసు సాధ్యపరచారు (కొలొస్సయులకు 1:21–23; 1 పేతురు 1:3, 4). మనం దేవుని పిల్లలం కావాలంటే, ఆయన రూపాంతరం పొందినప్పుడు దేవుడు ఆదేశించినట్టే, మనం యేసు మాట వినవలసియుంది (మత్తయి 17:5). లేకుంటే, మనం సర్వ నాశనం చేయబడతాం (అపొస్తలుల కార్యములు 3:23). మన విశ్వాసం ఆయన రక్తంలో ఉంచాలి (రోమా 3:25). నిజంగా మనం ఆయనయందు నమ్మికయుంచి, మన పాపముల విషయమై మారుమనస్సు పొంది, ఆయనను ప్రభువుగా సేవించ తీర్మానించుకోవాలి (అపొస్తలుల కార్యములు 3:19), ఆయనయందలి మన విశ్వాసాన్ని ఒప్పుకోవాలి (రోమా 10:9, 10), మన పాపములు క్షమింపబడేలా బాప్తిస్మం పొందాలి (అపొస్తలుల కార్యములు 2:38). ఈ కార్యాలు జరిగించడంవలన, మనం తిరిగి జన్మించినవారమై (యోహాను 3:3–5) దేవుని పిల్లలమౌతాం (గలతీయులకు 3:26, 27).

## ఆయన వాక్యము వినేవారు

యేసు చేసిన అద్భుతాలను గూర్చి యోహాను వ్రాయడంలోని ఉద్దేశం, వాటిని చదవడం ద్వారా ఆయనయందు మనం విశ్వసించి నిత్య జీవం పొందుటయే (యోహాను 20:30, 31). యేసే క్రీస్తయి ఉన్నాడని యూదులను ఒప్పించడమే యేసు అద్భుతముల లోని ఉద్దేశమైయున్నట్టు పేతురు తెలిపాడు (అపొస్తలుల కార్యములు 2:22, 36). వారు పేతురు ప్రసంగాన్ని విన్నప్పుడు, హృదయములో పొడువబడినవారై రక్షింప బడడానికి తాము ఏమి చేయాలో తెలిసికోగోరారు. కొర్నేలియైతే, తానును తన యింటివారును రక్షింపబడడానికి పేతురును పిలిపించుకోమని ఆదేశం పొందాడు (అపొస్తలుల కార్యములు 11:13, 14లను; 10:47, 48తో కలిసి ఆలోచించు). దేవుని వాక్యముచేత మనం మరల జన్మించామని పేతురు వ్రాశాడు. విని, విశ్వసించి, లోబడేవారికి మాత్రమే ప్రయోజనకరమైయుంటుంది.

యేసు మాట వినకయు, సువార్తకు లోబడకయునున్నవారు నశిస్తారు (2 థెస్సలొనీకయులకు 1:8). ఇది సత్యం ఎందుకంటె దాన్ని అంగీకరించి దానియందే నిలిచియుండువారిని రక్షించడానికి సువార్త దేవుని శక్తియైయుంది (రోమా 1:16; 1 కొరింథీయులకు 15:1, 2).

## ఆయనయందు నమ్మికయుంచినవారు

యేసునందు మనం నమ్మికయుంచినట్టయితే (యోహాను 8:24), మనం మన పాపంలో ఉండి చనిపోతాం. యేసునందలి విశ్వాసం నిత్య జీవానికి ఆధారం (యోహాను

3:16). ఏదియెలాగున్నా, దేవుని చిత్తానికి లోబడనొల్లకుంటే మనకు ప్రతిఫలం దొరకదు (హెబ్రీయులకు 11:6). యోహాను యిలా వ్రాశాడు, “కుమారునియందు విశ్వాస ముంచువాడే నిత్యజీవముగలవాడు, కుమారునికి విధేయుడు కానివాడు జీవము చూడదు గాని దేవుని ఉగ్రత వానిమీద నిలిచియుండును” (యోహాను 3:36). దేవుడు అంగీకరించే విశ్వాసము విధేయతకు నడిపించే విశ్వాసమైయుంటుంది (యాకోబు 2:18, 20, 24, 26). యేసు “తనకు విధేయులైనవారికి నిత్య రక్షణకు కారకుడై యుంటాడు” (హెబ్రీయులకు 5:9బి).

## ఆయనను సేవింప తీర్మానం గలవారు

క్షమింపబడడానికి మనం మారుమనస్సు పొందాలి (అపొ. 2:38; 3:19). మనం పాపం చేసినట్టు పశ్చాత్తాపపడడం మారుమనస్సు కాదు. “దైవచిత్తానుసారమైన దుఃఖము రక్షణార్థమైన మారుమనస్సును కలుగజేయును; ఈ మారుమనస్సు దుఃఖమును పుట్టించదు. అయితే లోకసంబంధమైన దుఃఖము మరణమును కలుగజేయును” (2 కొరింథీయులకు 7:10). “మారుమనస్సు” పొంది “ప్రార్థించినప్పుడు” క్షమింపబడిన వారు (అపొస్తలుల కార్యములు 8:18–22) బాప్తిస్మం పొందినవారే (అపొస్తలుల కార్యములు 8:13). క్రైస్తవులు కానివారికి క్షమింపబడుటకు ప్రార్థించుడని చెప్పనేలేదు.

మారుమనస్సు ప్రార్థన కాదు. దుష్టత్వంనుండి మరలి దేవుని సేవించాలనే తీర్మానమే మారుమనస్సు. మనం జరిగించిన అపవిత్రమైన కార్యములనుండి మారుమనస్సు పొందాలి (అపొస్తలుల కార్యములు 8:22; ప్రకటన 2:21, 22; 9:20, 21; 16:10, 11). దేవునివైపుకు మరలి ఆయనను సేవించడమనేది మారుమనస్సును వెంబడించాలి (మత్తయి 3:8; 26:20; ప్రకటన 2:5).

మారుమనస్సు పొందనివారు నశించిపోతారు (2 పేతురు 3:9). మారుమనస్సు పొంది, మరలి, బాప్తిస్మం పొందినవారు క్షమింపబడతారు.

## యేసునందు తమ విశ్వాసాన్ని ఒప్పుకున్నవారు

రక్షింపబడడానికి, యేసును ప్రభువుగా ఒప్పుకొనవలసినవారమై ఉన్నాం:

> ... యేసు ప్రభువని నీ నోటితో ఒప్పుకొని, దేవుడు మృతులలోనుండి ఆయనను లేపెనని నీ హృదయమందు విశ్వసించినయెడల, నీవు రక్షింపబడుదువు. ఏలయనగా నీతి కలుగునట్లు మనుష్యుడు హృదయములో విశ్వసించును, రక్షణ కలుగునట్లు నోటితో ఒప్పుకొనును (రోమా 10:9, 10).

మనం ఒప్పుకొనవలసిన ఒప్పుకోలు యేసు క్రీస్తని (అపొస్తలుల కార్యములు 8:37). ఇది పాపపు ఒప్పుకోలు కాదు సరిగదా, అది పాపక్షమాపణ కొరకు ప్రార్థన కూడ కాదు. మనం రక్షింపబడడానికి ప్రార్థన అవసరమయ్యింది కాదు.

యూదుల పెంతెకొస్తను పండుగ ఆరంభమందు పేతురు యోవేలు 2:32ఎ ప్రవచనాన్ని ఎత్తి చెప్తూ, "**ప్రభువు** నామమునుబట్టి ప్రార్థనచేయువారందరును (call on the name of the Lord) రక్షణ పొందుదురు" అని చెప్పాడు (అపొస్తలుల కార్యములు 2:21). "ప్రభువు నామమున నివేదించుకొనువారు" అంటే "ప్రార్థన చేసేవారందరు" అని పేతురు వ్యాఖ్యానించలేదు. రక్షింపబడడానికి తామేమి చేయవలెనో జనులు అడిగినప్పుడు (అపొస్తలుల కార్యములు 2:37), ప్రార్థించుడని పేతురు వారికి తెలుపలేదు. కాని, "మీరు మారుమనస్సు పొంది, పాపక్షమాపణ నిమిత్తము ప్రతివాడు యేసుక్రీస్తు నామమున బాప్తిస్మము పొందుడి" అని చెప్పాడు (అపొస్తలుల కార్యములు 2:38).

"లేచి పట్టణములోనికి వెళ్లుము, అక్కడ నీవు ఏమి చేయవలెనో అది నీకు తెలుపబడునని" (అపొస్తలుల కార్యములు 9:6) పౌలు అనబడిన సౌలుకు యేసు తెలిపారు (అపొస్తలుల కార్యములు 13:9). దమస్కునందు అతడు మూడు దినములు ఉపవాసమున్నాడు (అపొస్తలుల కార్యములు 9:9), ప్రార్థన చేశాడు (అపొస్తలుల కార్యములు 9:11బి). అననీయ ప్రభువుచే పంపబడినవాడై (అపొస్తలుల కార్యములు 9:10, 11), సౌలునొద్దకు వచ్చి, "... నీవు తడవుచేయుట ఎందుకు? లేచి ఆయన నామమునుబట్టి ప్రార్థనచేసి (calling on His name) బాప్తిస్మము పొంది నీ పాపములను కడిగివేసికొనుమని" చెప్పాడు (అపొస్తలుల కార్యములు 22:16). క్షమింపబడడానికి ప్రార్థన చేయుమని సౌలుకు చెప్పలేదు. ప్రభువును బాప్తిస్మమందు పిలుచుటవలన అతడు క్షమించబడ్డాడు. "పిలుచుట" (గ్రీకు.: *epikaleo*; "calling") అనేదానికి "ప్రార్థించుట" అని అర్థం కాదు. విచారణకు విన్నపం – తరువాత పౌలు కైసరుకు నివేదించుకొన్నట్లు (అపొస్తలుల కార్యములు 25:11, 12, 21, 25; 26:32; 28:19). మనం బాప్తిస్మం పొందినప్పుడు శుద్ధీకరింపబడడానికి విన్నవించుకొంటాం (అపొస్తలుల కార్యములు 8:12; 19:5; అపొస్తలుల కార్యములు 2:38; 1 పేతురు 3:21లను చూడు). రక్షణ కొరకైన ఈ అపీలు (విన్నపం) యేసు నామమున మాత్రమే జరుగుతుంది (అపొస్తలుల కార్యములు 4:11, 12).

యేసును ప్రభువని మనం ఒప్పుకొన్నప్పుడు, ప్రభువుగా ఆయనకు మనం లోబడవలసినవారమై ఉన్నాం. "నేను చెప్పు మాటలప్రకారము మీరు చేయక 'ప్రభువా, ప్రభువా,' అని పిలుచుట ఎందుకు?" అని ఆయన అన్నారు (లూకా 6:46). " 'ప్రభువా, ప్రభువా,' అని నన్ను పిలుచు ప్రతివాడును పరలోక రాజ్యములో ప్రవేశింపడుగాని పరలోకమందున్న నా తండ్రి చిత్తప్రకారము చేయువాడే ప్రవేశించును" (మత్తయి 7:21). ప్రభువుగా ఆయనకు తన్ను తాను లోబరచుకోలేని ఎవనికైనా యేసును ప్రభువని పిలిచే హక్కు లేదు.

యేసును ఒప్పుకొనక, ఆయనను మనం కాదన్నట్టయితే, తన తండ్రియింట మనలను ఆయన ఎరుగనను (మత్తయి 10:33).

## ఆయనతో కూడ పాతిపెట్టబడి లేపబడినవారు

యేసునొద్ద మనం నేర్చుకొని, ఆయనయందు నమ్మికయుంచవచ్చి, ఆయనకొరకు

జీవించాలనే హృదయ తీర్మానంతో పాపక్షమాపణ కొరకు బాప్తిస్మం పొందినట్టయితే, మన పాపములు కడిగివేయబడతాయి, మనం రక్షింపబడతాం (మార్కు 16:16; 1 పేతురు 3:21). రక్షణను మనం పొందక ముందు దేవుడు కోరిన బాప్తిస్మమనేది కూడ జరగాలి.

పాపములనుండి మనలను మనం కడుగుకొనడానికి బాప్తిస్మము అనేది ఒక పని కాదు; మన పాపములు యేసు రక్తంవలన కడుగబడతాయి (ప్రకటన 1:5). సిలువ మరణానికి ఆయన లోబడడంవలన, మనం నీతిమంతులుగా తీర్చబడడానికి (ఆయన ఈ పని జరిగించారు) (2 కొరింథీయులకు 5:21) మన పాప రుణాన్ని ఆయన చెల్లించారు (1 పేతురు 1:18, 19). మరణానికి తనను అప్పగించుకొన్నప్పుడు ఆయనకు ఏమి జరిగిందో దానివలన ఆయన మన రక్షణను సంపాదించారు (ఫిలిప్పీయులకు 2:8; హెబ్రీయులకు 5:8, 9). ఆలాగుననే, మనం ఏదో చేసినట్టు కాకుండ, మనకు ఏదో చేయబడినట్టు – బాప్తిస్మమందు మనం లోబడతాం. మనలను మనం బాప్తిస్మమనే దానికి అప్పగించుకొంటాం.

బాప్తిస్మమందు ఆత్మసంబంధమైన శస్త్ర చికిత్సను పొందుతాం, మన గత పాపములను తీసివేయుట (కొలొస్సయులకు 2:13, 14). ఆ శస్త్ర చికిత్స చేసేది యేసు. తాను వాగ్దానం చేసింది జరిగించగలడని ఆయనకు మనం అప్పగించుకొంటాం. ఆయన సిలువ వేయబడినప్పుడు యితరుల చేతులకు యేసు అప్పగించుకొన్నట్టే, బాప్తిస్మమందు మనం మరో వ్యక్తి చేతులకు అప్పగించుకుంటాం.

బాప్తిస్మమందు పాపము విషయమై చనిపోవుటకు పాతిపెట్టబడి నూతన జీవము పొంది నడచుకొనడానికి క్రీస్తుతో కూడ లేపబడతాం (రోమా 6:4; కొలొస్సయులకు 2:12). మార్కు 16:16లో "బాప్తిస్మం రక్షణతో సంబంధం కలిగియున్నట్టు యేసు చెప్పారు – రక్షణను ఉత్పత్తి చేసేదిగా కాదు గాని, రక్షణను పొందుటకు తప్పనిసరి అవసరమైనదిగా ఉంది."[1] పేతురు అదే సత్యాన్ని నేర్పించాడు (బోధించాడు):

> "ఎనిమిదిమంది నీటి ద్వారా రక్షణ పొందుటకు సాధనమైన ఓడను గూర్చి" మాట్లాడుతూ (1 పేతురు 3:20), అతడు ఈ ప్రతిపాదనను చేశాడు: "దానికి సాదృశ్యమైన బాప్తిస్మము ఇప్పుడు మిమ్మును రక్షించుచున్నది; అదేదనగా శరీరమాలిన్యము తీసివేయుట కాదు గాని యేసుక్రీస్తు పునరుత్థాన మూలముగా దేవుని విషయము నిర్మలమైన మనస్సాక్షినిచ్చు ప్రత్యుత్తరమే" (1 పేతురు 3:21).[2]

నీటిమూలముగాను, ఆత్మమూలముగాను మనము జన్మింపకుంటే పరలోక రాజ్యములో ప్రవేశింపలేము (యోహాను 3:5). జీవాన్ని తెచ్చే వాక్యాన్ని (యోహాను 6:63; 1 పేతురు 1:23), సత్యాన్ని "ఆత్మ" తెచ్చి (యోహాను 16:13), పాపమునుండి మనలను స్వతంత్రులనుగా చేస్తాడు (యోహాను 8:32). "నీరు" అనేది నీటి బాప్తిస్మం (అపొస్తలుల కార్యములు 8:38, 39).

"అయితే ఫిలిప్పు దేవుని రాజ్యమును గూర్చియు యేసుక్రీస్తు నామమును గూర్చియు సువార్త ప్రకటించుచుండగా వారతని నమ్మి, పురుషులును స్త్రీలును బాప్తిస్మము పొందిరి" (అపొస్తలుల కార్యములు 8:12). ఫిలిప్పు దేవుని రాజ్యమును ప్రకటించాడు, జనులు

దాన్ని నమ్మినప్పుడు బాప్తిస్మం పొందడం అనే ఫలితం వచ్చింది. ఫిలిప్పు ప్రకటించిన రాజ్యములో ప్రవేశించాలని వారు ప్రత్యుత్తరం యిచ్చారనేది స్పష్టమయింది. యేసును గూర్చిన ఫిలిప్పు సందేశాన్ని వారు నమ్మారు (అపొస్తలుల కార్యములు 8:5). అతడు దాన్ని తన ద్వారా పని చేస్తున్న ఆత్మ యొక్క సహాయంతో ప్రకటించాడు (అపొస్తలుల కార్యములు 6:3, 5). దానికి ఫలితంగా వారు బాప్తిస్మం పొందారు. ఈ విధంగా బాప్తిస్మం పొందడం ద్వారా వారు "నీటి" మూలంగా జన్మించారు. ఫిలిప్పు ద్వారా పని చేస్తున్న "ఆత్మ" ద్వారా వారు విధేయతకు నడిపించబడినవారై ఆత్మ మూలంగా జన్మించారు. ఫిలిప్పు ప్రకటనకు వారి ప్రత్యుత్తరం ద్వారా వారు దేవుని రాజ్యంలో ప్రవేశించారు.

## సంగ్రహం

తన్ను ఆరాధించ వెదకే ప్రతివాని ఆరాధనను దేవుడు అంగీకరింపడు. మన ఆరాధన అంగీకారంగా ఉండాలంటే, పాపములనుండి రక్షింపబడిన ఆయన పిల్లలమైయుండాలి. మనం విశ్వాసంవలనను ఆయనను ధరించుకొనడానికి క్రీస్తులోనికి బాప్తిస్మం పొందుటవలనను మనం దేవుని పిల్లలమౌతాం. ఆయనచే అంగీకరింపబడడానికి గాను ఆయన పిల్లలే ఆయనను ఆత్మతో సత్యముతో ఆరాధించాలి.

ఈ జీవితం యివ్వగల మహా గొప్ప అనుభవాలలో దేవుని ఆరాధించడం ఒకటి. దేవుని దృష్టిలో మన ఆరాధన అంగీకారంగా ఉండునట్లు మనం నిశ్చయం కలిగియుండాలి. ఆయనకు అంగీకారమైన మార్గంలో నమ్మకమైన పిల్లలంగా ఆయనను సమీపించి మన ఆరాధన ఆయన అంగీకరించునట్టి నిశ్చయత కలిగియుండగలం.

సూచనలు

[1]Owen D. Olbricht, *Baptism: A Response of Faith* (Delight, Ark.: Gospel Light Publishing Co., 2000), 86. [2]Ibid., 88.